ఉంది. దాని ముందు ఈ దీపాల వెలుగు ఏమనిపిస్తుంది? ఇప్పుడు లైట్‌హౌస్ (ప్రకాశాన్ని ఇచ్చేవారిగా), మైట్‌హౌస్ (శక్తిని ఇచ్చేవారిగా) అవ్వాలి. బేహద్‌వైపు దృష్టి పెట్టుకోండి. బేహద్ దృష్టి తయారైతే సృష్టి పరివర్తన అవుతుంది. సృష్టి పరివర్తన అనే ఇంత పెద్ద కార్యం కొద్ది సమయంలో సంపన్నం చేయాలి. కనుక వేగము మరియు విధి కూడా బేహద్‌గా వేగంగా ఉండాలి.

మీ వృత్తి ద్వారా దేశవిదేశాల వాయుమండలంలో ఒకే మాట రావాలి - బేహద్ యజమాని విశ్వయజమాని, బేహద్ రాజ్యాధికారి, బేహద్ సత్యమైన సేవాధారి మా దేవాత్మలు వచ్చేశారని. ఇప్పుడు ఈ బేహద్ మాట దేశవిదేశాలలో వ్యాపించాలి. అప్పుడు సంపూర్ణత మరియు సమాప్తి సమీపంగా అనుభవం అవుతాయి. మంచిది.

శ్రేష్ఠభావన, శ్రేష్ఠకామన పూర్తి చేసే నలువైపుల పిల్లలకు, ఫరిస్తా నుండి దేవత అయ్యే ఆత్మలకు, సదా ఉన్నతస్థితిలో స్థితులయ్యే లైట్‌హౌస్, మైట్‌హౌస్ విశేష ఆత్మలకు, బాప్‌దాదా యొక్క సూక్ష్మ సైగలను అర్థం చేసుకునే విశాలబుద్ధి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## గోల్డెన్ జూబ్లీ యొక్క గోల్డెన్ (స్వర్ణిమ) సంకల్పం ......16-2-86

భాగ్యవిధాత బాబా తన యొక్క భాగ్యవంతులైన పిల్లలతో మాట్లాడుతున్నారు:-

ఈరోజు భాగ్యవిధాత బాబా తన యొక్క నలువైపుల ఉన్న కోటానుకోట్ల భాగ్యవంతులైన పిల్లలని చూస్తున్నారు. ప్రతి ఒక్క బిడ్డ యొక్క మస్తకంలో మెరుస్తున్న భాగ్యసితార చూసి సంతోషిస్తున్నారు. తన పిల్లలందరు భాగ్యవంతులుగా ఉండే తండ్రి కల్పమంతటిలో ఎవరూ ఉండరు. నెంబర్‌వారీ భాగ్యవంతులు అయినప్పటికీ కూడా ఈనాటి ప్రపంచం ముందు శ్రేష్ఠ భాగ్యం యొక్క చివరి నెంబర్ భాగ్యవాన్ బిడ్డ కూడా చాలా శ్రేష్ఠమైనవారు. అందువలన బేహద్ బాప్‌దాదాకి కూడా తన పిల్లలందరి భాగ్యం గురించి గర్వంగా ఉంది. బాప్‌దాదా కూడా సదా ఓహో! నా యొక్క భాగ్యవంతులైన పిల్లలూ ఓహో! అనే సంలగ్నతలో నిమగ్నం అయ్యి ఉండే పిల్లలూ అంటూ ఇదే పాట పాడుతూ ఉంటారు. బాప్‌దాదా ఈరోజు విశేషంగా పిల్లలందరి స్నేహం మరియు ధైర్యం అనే రెండు విశేషతలకి శుభాకాంక్షలు ఇవ్వడానికి వచ్చారు.

ప్రతి ఒక్కరు శక్తిననుసరించి స్నేహానికి ఫలితం సేవలో చూపిస్తున్నారు. ఒకే సంలగ్నతతో ఒకే బాబాని ప్రత్యక్షం చేసే ధైర్యం ప్రత్యక్ష రూపంలో చూపించారు. తమ తమ కార్యాలు ఉత్సాహ ఉల్లాసాలతో సంపన్నం చేసారు. ఈ కార్యం యొక్క సంతోషం యొక్క శుభాకాంక్షలు బాప్‌దాదా ఇస్తున్నారు. దేశవిదేశాల నుండి సమ్ముఖంలోకి వచ్చిన వారికి లేదా దూరంగా ఉన్నా కూడా తమ మనస్సు యొక్క శ్రేష్ఠ సంకల్పం ద్వారా, సేవ ద్వారా సహయోగి అయిన పిల్లలందరికీ బాప్‌దాదా 'సదా సఫలత భవ! సదా ప్రతి కార్యంలో సంపన్న భవ! సదా ప్రత్యక్ష ప్రమాణ భవ!' అనే వరదానాలు ఇస్తున్నారు. అందరూ స్వపరివర్తన యొక్క సేవలో ఇంకా ముందుకి వెళ్ళాలనే శుభ ఉత్సాహ ఉల్లాసాలతో చేసిన ప్రతిజ్ఞలు బాప్‌దాదా విన్నారు. వినిపించాను కదా - బాప్‌దాదా దగ్గర మీ సాకార ప్రపంచ టి.వి. కంటే అతీతమైన శక్తిశాలి టి.వి. ఉంది. మీరు కేవలం శరీర


Created by Universal Document Converter

అభినయం చూడగలరు కానీ బాప్‌దాదా మనస్సు యొక్క సంకల్పాలని కూడా చూడగలరు. పాత్ర అభినయించిన ప్రతీ ఒక్కరు సంకల్పసహితంగా, మనస్సు యొక్క గతి మరియు విధి, మరియు తనువు యొక్క గతి మరియు విధి చూసారు మరియు విన్నారు. ఏమి చూసి ఉంటారు? ఈరోజు శుభాకాంక్షలు ఇవ్వడానికి వచ్చాను అందువలన ఈరోజు వేరే విషయాలు చెప్పను. బాప్‌దాదాతో పాటు సేవా సహయోగి పిల్లలందరు ఒక విషయంలో చాలా సంతోషంతో చప్పట్లు కొట్టారు, చేతి చప్పట్లు కాదు. సంతోష చప్పట్లు కొట్టారు. మొత్తం సంగఠనలో సేవ ద్వారా ఇప్పుడిప్పుడే బాబాని ప్రత్యక్షం చేయాలని, ఇప్పుడిప్పుడే విశ్వంలో ధ్వని వ్యాపింపచేయాలని..... ఇవే ఉత్సాహ ఉల్లాసం యొక్క సంకల్పం అందరిలో ఉంది. ఉపన్యాసం చెప్పేవారిలో అయినా, వినేవారిలో అయినా, ఏదైనా స్థూలకార్యం చేసేవారిలో అయినా అందరిలో ఇదే సంకల్పం సంతోషరూపంలో బాగా ఉంది. అందువలన నలువైపుల సంతోషం యొక్క మెరుపు, బాబాని ప్రత్యక్షం చేయాలనే ఉల్లాసం, వాతావరణాన్ని సంతోషపు అలల్లోకి తీసుకువచ్చే విధంగా ఉంది. ఎక్కువమంది సంతోషం మరియు నిస్వార్థ స్నేహం యొక్క అనుభవం అనే ప్రసాదం తీసుకుని వెళ్ళారు. అందువలన బాప్‌దాదా కూడా పిల్లల సంతోషంలో సంతోషం అయిపోయారు. అర్థమైందా!

గోల్డెన్ జూబ్లీ కూడా జరుపుకున్నారు కదా! ఇప్పుడు ఇక ముందు ఏమి జరుపుకుంటారు? వజ్రతుల్యజూబ్లీ ఇక్కడే జరుపుకుంటారా లేక మీ రాజ్యంలో జరుపుకుంటారా? గోల్డెన్ జూబ్లీ ఎందుకు జరుపుకున్నారు? స్వర్ణిమ ప్రపంచం రావాలనే జరుపుకున్నారు కదా! ఈ గోల్డెన్ జూబ్లీలో ఏ గోల్డెన్ సంకల్పం చేసారు? ఇతరులకి అయితే చాలా స్వర్ణిమ సంకల్పాలు వినిపించారు, మంచిమంచివి వినిపించారు. మరి మీ కోసం ఏ విశేష స్వర్ణిమ సంకల్పం చేసారు? సంవత్సరమంతా ప్రతి సంకల్పం, ప్రతి సెకను స్వర్ణిమంగా ఉండాలి. ప్రపంచం వారైతే కేవలం గోల్డెన్ మార్నింగ్ (స్వర్ణిమ ఉదయం), గోల్డెన్ నైట్ (స్వర్ణిమ రాత్రి), గోల్డెన్ ఈవెనింగ్ (స్వర్ణిమ సాయంత్రం) అని అంటారు. కానీ శ్రేష్ఠ ఆత్మలైన మీ యొక్క ప్రతి సెకను స్వర్ణిమం. గోల్డెన్ సెకండు, కేవలం గోల్డెన్ మార్నింగ్ లేదా గోల్డెన్ నైట్ కాదు, ప్రతి సెకండు మీ రెండు కళ్ళలో స్వర్ణిమ ప్రపంచం మరియు స్వర్ణిమ ప్రకాశపు స్వీట్‌హోమ్ (పరంధామం) ఉండాలి. అది స్వర్ణిమ ప్రకాశం (పరంధామం), ఇది స్వర్ణిమ ప్రపంచం (సత్యయుగం) అలా అనుభవమవ్వాలి. గుర్తుంది కదా - ఆదిలో ఒక చిత్రం తయారుచేసేవారు. ఒక కంటిలో ముక్తి - రెండవ కంటిలో జీవన్ముక్తి. ఈ అనుభవం చేసుకోవడమే గోల్డెన్ జూబ్లీ యొక్క స్వర్ణిమ సంకల్పం. ఈ సంకల్పం అందరూ చేసారా లేక కేవలం దృశ్యాలు చూస్తూ సంతోషపడ్డారా? ఈ శ్రేష్ఠ కార్యానిదే గోల్డెన్ జూబ్లీ. కార్యానికి నిమిత్తమైన మీరందరూ కూడా కార్యం యొక్క సహయోగులు. కేవలం సాక్షి అయ్యి చూసేవారు కాదు, సహయోగులు, విశ్వ విద్యాలయం యొక్క గోల్డెన్ జూబ్లీ ఇది. ఒకరోజు యొక్క విద్యార్ధి అయినా వారికి కూడా గోల్డెన్ జూబ్లీయే మరియు తయారైన జూబ్లీకి చేరుకున్నారు. తయారుచేసే శ్రమ వారిది మరియు జరుపుకునే సమయానికి మీరందరూ చేరుకున్నారు. కనుక అందరికీ బాప్‌దాదా కూడా గోల్డెన్ జూబ్లీ యొక్క శుభాకాంక్షలు చెప్తున్నారు. అందరూ ఈవిధంగా భావిస్తున్నారు కదా! కేవలం చూసేవారు కాదు కదా! తయారయ్యేవారా లేక చూసేవారా? చూడటం అయితే ప్రపంచంలో చాలా చూశారు. కానీ ఇక్కడ చూడటం అంటే తయారవ్వటం, వినటం అంటే తయారవ్వటం. కనుక ఏమి సంకల్పం చేసారు? ప్రతి సెకండు స్వర్ణిమంగా ఉండాలి. ప్రతి సంకల్పం స్వర్ణిమంగా

Created by Universal Document Converter

ఉండాలి. సదా ప్రతి ఆత్మపట్ల స్నేహం యొక్క సంతోషమనే స్వర్ణిమ పుష్పాల వర్షం కురిపించండి. ఈ స్నేహ వర్షం శత్రువుని కూడా మిత్రునిగా చేసేస్తుంది. ఎవరు మీకు గౌరవం ఇచ్చినా, ఇవ్వకపోయినా; అంగీకరించినా అంగీకరించకపోయినా కానీ మీరు సదా స్వమానంలో ఉంటూ ఇతరులకి స్నేహదృష్టి, స్నేహవృత్తి ద్వారా ఆత్మికగౌరవం ఇస్తూ వెళ్ళండి. వాళ్ళు అంగీకరించినా, అంగీకరించకపోయినా మీరు వారిని మీ మధురమైన అన్నయ్య, మధురమైన అక్కయ్యగా అంగీకరించి నడవండి. వారు అంగీకరించకపోయినా మీరు అంగీకరించగలరు కదా! వాళ్ళు రాళ్ళు విసిరినా మీరు రత్నాలు ఇవ్వండి. మీరు కూడా రాళ్ళు విసరకండి. ఎందుకంటే మీరు రత్నాల సాగరుడైన బాబా యొక్క పిల్లలు. రత్నాల ఖజానాకి యజమానులు. కోటానుకోటాను కోట్లకు అధిపతులు. వారు ఇచ్చినప్పుడే నేను ఇస్తాను అనుకునే బికారులు కాదు – ఇది అడుక్కునే సంస్కారం. దాత పిల్లలు ఎప్పుడూ తీసుకోవడానికి చేయి చాచరు. బుద్ధి ద్వారా అయినా కానీ – వీరు చేస్తే నేను చేస్తాను. వీరు స్నేహం ఇస్తే నేను స్నేహం ఇస్తాను, వారు గౌరవం ఇస్తే నేను గౌరవం ఇస్తాను ఇది కూడా చేయి చాచటం. ఇది కూడా రాయల్ బికారీ స్థితి. దీనిలో నిష్కామ యోగి అవ్వండి. అప్పుడే స్వర్ణిమ ప్రపంచం యొక్క సంతోషపు అల విశ్వానికి చేరుకుంటుంది. విజ్ఞానశక్తి విశ్వమంతటినీ సమాప్తి చేయగల శక్తిశాలి సామాగ్రి తయారుచేసింది. కొద్ది సమయంలో కార్యం సమాప్తి అయిపోతుంది. ఎలాగైతే విజ్ఞానశక్తి ఇలాంటి పరిశుద్ధ సామాగ్రి తయారుచేసిందో అదేవిధంగా జ్ఞానశక్తి కలిగిన మీరు ఇలాంటి శక్తిశాలి వృత్తి మరియు వాయుమండలాన్ని తయారుచేయండి. కొద్ది సమయంలోనే నలువైపుల సంతోషపు అల, సృష్టి యొక్క శ్రేష్ఠ భవిష్యత్తు యొక్క అల, చాలా త్వరత్వరగా వ్యాపించాలి. సగం ప్రపంచం, ఇప్పుడు సగం చనిపోయింది. భయమనే మృత్యుశయ్యపై నిద్రపోతూ ఉంది. వారికి సంతోషమనే ఆక్సిజన్ ఇవ్వండి. ఇదే గోల్డెన్ జూబ్లీ యొక్క గోల్డెన్ సంకల్పం సదా ఎదురుగా ఉండాలి. ఏమి చేయాలో అర్థమైందా! ఇప్పుడు విధానాన్ని వేగంగా చేసుకోండి. ఇప్పటి వరకు ఏదైతే చేసారో అది చాలా మంచిగా చేసారు. ఇప్పుడు ఇక ముందు ఇంకా మంచిగా చేస్తూ వెళ్ళండి.

డబల్ విదేశీయులకి చాలా ఉల్లాసం ఉంది. ఇప్పుడైతే డబల్ విదేశీయుల అవకాశ. చాలామంది చేరుకున్నారు కూడా! అర్థమైందా! ఇప్పుడు అందరికీ సంతోషం యొక్క ప్రసాదం తినిపించండి. మనస్సుకి సంతోషమే మిఠాయి కదా! కనుక మనస్సుకి సంతోషమైన మిఠాయి ఎక్కువ పంచిపెట్టండి! సేవాధారులు కూడా సంతోషంతో నాట్యం చేస్తున్నారు కదా! నాట్యం చేయటం ద్వారా అలసట సమాప్తి అయిపోతుంది. కనుక సేవ యొక్క లేక సంతోషం యొక్క నృత్యం అందరికీ కనిపించిందా? ఏమి చేసారు? నృత్యం చూపారు.

సర్వ శ్రేష్ఠ భాగ్యవంతులకి, విశేషాత్మలకు, ప్రతి సెకను, ప్రతి సంకల్పం స్వర్ణిమంగా చేసుకునే ఆజ్ఞాకారీ పిల్లలకు, సదా దాత యొక్క పిల్లలుగా అయ్యి జోలెను నింపుకునే సంపన్న పిల్లలకు, సదా విధాత మరియు వరదాత అయ్యి అందరికీ ముక్తి లేక జీవన్ముక్తి యొక్క ప్రాప్తి ఇచ్చేవారికి, సదా నిండుగా వుండే పిల్లలకు బాప్‌దాదా యొక్క స్వర్ణిమ స్నేహం యొక్క, స్వర్ణిమ సంతోష పుష్ప సహిత ప్రియస్మృతులు, శుభాకాంక్షలు మరియు నమస్తే.

Created by Universal Document Converter